1.తరగతి: 10 వతరగతి　　2.విషయం: సాంఘిక శాస్త్రం　　3.పాఠం పేరు: భారత దేశం:భౌగోళిక స్వరూపాలు　　4.పీరియడ్ల సంఖ్య: 7

5. పీరియడ్ సమయం: 40 నిమిషములు　　6.భోదనా సోపానాలు

| పీరియడ్ నం. | ఉపోద్ఘాతము (5 ని॥) (1.పలకరింపు, 2.మైండ్ మ్యాపింగ్, 3.పాఠ్యాంశ ప్రకటన) | పాఠం చదివి కీలక భావనలు, పదాలు గుర్తించుట (15 నిమిషాలు) | భావనల అవగాహన-చర్చ (1.మాట్లాడించుట, 2.ప్రశ్నించుట, 3.అవగాహన కొరకు ప్రశ్నలు వేయుట. (10 నిమిషాలు) | ఇంటిపని/ మూల్యాంకనం (10 నిమిషాలు) |
|---|---|---|---|---|
| 1 | 1. గుడ్ మార్నింగ్ పిల్లలు, | ఉనికి, అక్షాంశాలు, రేఖాంశాలు, భారత ద్వీపకల్పం, ఆర్కిటిక్ వృత్తం, ఇందిరాపాయింట్, ఐ.యస్.టి., జి.యం.టి., | 1. దేశంలో మీకు చూడాలని ఉన్న రెండు ప్రాంతాలు, కారణాలు చెప్పండి., ఆంధ్రప్రదేశ్ భౌగోళిక స్వరూపాల గురించి ఏమి తెలుసుకున్నారు? | 1.భారతదే సరిహద్దును గుర్తించండి. రంగులతో నింపండి., 2.పటంలో ఉన్న స్కేలు ఆధారంగా బంగ్లాదేశ్ తో భారతదేశ సరిహద్దు పొడివును అంచనా వేయండి., 3.అహ్మదాబాద్, ఇంఫాల్ సూర్యోదయ, సూర్యాస్తమయాలు దాదాపుగా ఏవి?, 4.పశ్చిమాన ఉన్న గుజరాత్ కంటే అరుణాచల్‌ప్రదేశ్‌లో సూర్యోదయం రెండు గంటల ముదు అవుతుంది, కానీ గడియారాలు ఒకే సమయం చూపిస్తాయి. ఎందుకని? |
| | 2. ప్రపంచ పటం చూసి భారత దేశాన్ని, దాని పొరుగు దేశాలను గుర్తించండి. | | 2. భారతదేశ ఉనికిని గురించి తోటి విద్యార్థులను ప్రశ్నించండి. ఇందిరాపాయింట్ ఎక్కడ ఉంది? దీని ప్రత్యేకత ఏమిటి?, భారతదేశ రేఖాంశ విస్తరణ ఎంత? | |
| | 3. భారతదేశం- ఉనికి, | | 3. ఒక ప్రాంతాన్ని ఖచ్చితంగా సూచించడానికి ఏమి ఉపయోగిస్తారు?, "భారతదేశ ద్వీపకల్పం" అన్న పదాన్ని తరచుగా ఎందుకు ఉపయోగిస్తాం? | |
| 2 | 1. గుడ్ మార్నింగ్ పిల్లలు, | అంగారా, గొండ్వానా, భూగర్భనిర్మాణం, శిలాశైథిల్యం, క్రమక్షయం, నిక్షేపణం, ముడుత పర్వతాలు, లోయ, మైదానం. | 1.భూస్వరూపాల గురించి చెప్పండి. | 1. భారతదేశ ఉత్తర మైదానాలు ఏర్పాటుకు దోహదపడిన హిమాలయ, ద్వీపకల్ప నదులను పేర్కొనండి.భారతదేశ గొండ్వానా పలక యూరేషియాపలకతో డీకొట్టక పోయినట్టయితే ఏం జరిగేది? |
| | 2. భారతదేశ సరిహద్దులు, అక్షాంశ, రేఖాంశాల గురించి చెప్పండి | | 2.భారతదేశ ద్వీపకల్పం ఏ భూభాగం లోనిది? | |
| | 3. భారతదేశం- భూగర్భ నేపథ్యం | | 3. భారతదేశ భూభాగం, నేలలు ఎలా ఏర్పడ్డాయి?, హిమాలయాలు ఏ ప్రక్రియ వల్ల ఏర్పడ్డాయి?, ఉత్తర సమతల మైదాన ప్రాంతం ఎలా ఏర్పడింది? | |
| 3. | 1. గుడ్ మార్నింగ్ పిల్లలు, | చాపం, పర్వతశ్రేణులు, లోయలు, హిమాద్రి, నిమ్నహిమాలయాలు, పీర్‌పంజల్, మహాభారత పర్వతాలు, కులు, కాంగ్రా, శివాలిక్, డూన్, పూర్వాంచల్ పర్వతాలు | 1. వేసవి విడిది ప్రాంతాలగురించి చెప్పండి. | 1.మీ అట్లాసులో హిమాలయాలలోని మూడు పర్వతశ్రేణులను గుర్తించండి. 2.హిమాలయాల్లో సోపాన వ్యవసాయాన్ని, నదీ మార్గంలో గులకరాళ్లను గుర్తించండి. 3. హిమాలయాలవల్ల ఉపయోగం ఏమిటి? హిమాలయాలు భారతదేశానికి ఉత్తరాన కాకుండా దక్షిణాన ఉంటే ఏమయిండేది? |
| | 2. భారతదేశం- భూగర్భ నేపథ్యం గురించి ఏం తెలుసుకున్నారు. | | 2. హిమాలయాలను ఎన్ని రకాలుగా విభజించవచ్చు? హిమాద్రి అని వేటిని అంటారు ? హిమనీనదాల వల్ల ఏమయిన ఉపయోగం ఉందా? నిమ్నహిమాలయాలలో ముఖ్యమయిన పర్వతాలు, లోయలు, వేసవి విడిది ప్రాంతాలు ఏవి? | |
| | 3. భారతదేశం- హిమాలయాలు | | 3. శివాలిక్ శ్రేణిని ఏ ప్రాంతాలలో ఏఏ పేర్లతో పిలుస్తారు? డూన్‌లు అనగా నేమి? పూర్వాంచల్ పర్వతాలు ఎక్కడ ఉన్నాయి? | |
| పీరియడ్ నం. | ఉపోద్ఘాతము ( 1.పలకరింపు, 2.మైండ్ మ్యాపింగ్, 3.పాఠ్యాంశ ప్రకటన) | పాఠం చదివి కీలక భావనలు , పదాలు గుర్తించుట | భావనల అవగాహన-చర్చ (1.మాట్లాడించుట, 2.ప్రశ్నించుట, 3.అవగాహన కొరకు ప్రశ్నలు వేయుట. | ఇంటిపని/ మూల్యాంకనం |

| | | | | |
|---|---|---|---|---|
| 4. | 1. గుడ్ మార్నింగ్ పిల్లలు,<br>2. హిమాలయాల గరించి చెప్పండి<br>3. భారతదేశం-గంగా-సింధూ నది మైదానం | హిమాలయ నదులు, నిక్షేపం, ఉపనదులు, అంతర్వేది, భాబర్, తెరాయి, జీవనది | 1. నదుల గురించి చెప్పండి.<br>2. గంగా-సిందూ మైదానం ఎలా ఏర్పడింది?, గంగా-సిందూ మైదానాన్ని ఎన్ని భాగాలుగా విభజించవచ్చు?అవి ఏవి? అంతర్వేదులు ఎక్కడ ఉన్నాయి?<br>3. భాబర్, టెరాయి లు ఎక్కడ ఉన్నాయి? వలసవచ్చిన వారికోసం ఏ ప్రాంతాన్ని వ్యవసాయభూమిగా మార్చారు? | 1. జీవనదులను భారతదేశపటంలో గుర్తించండి, రంగులు వేయండి., అంతర్వేదుల లేనిచో ఏం జరిగేది? భాబర్, టెరాయి ల వల్ల ఉపయోగం ఏమిటి? మైదాన ప్రాంతంలో ఎక్కువ జనాబా ఉంటుంది ఎందుకు? |
| 5 | 1. గుడ్ మార్నింగ్ పిల్లలు,<br>2. గంగా-సింధూ నది మైదానం<br>3. భారతదేశం-ద్వీపకల్ప పీఠభూమి | ద్వీపకల్ప పీఠభూమి, మధ్య ఉన్నత భూములు, దక్కన్ పీఠ భూమి, మాల్వాపీఠభూమి, చోటానాగపూర్ పీఠభూమి, సాత్పురా పర్వతాలు, పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు, నీలగిరి పర్వతాలు, అగ్నిపర్వత ప్రక్రియ | 1.ద్వీపకల్ప పీఠభూమి గురించి చెప్పండి.<br>2.భారతదేశ ద్వీపకల్పపీఠభూమికి ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర అంచుగా ఏమి ఉన్నాయి? ద్వీపకల్పపీఠభూమిలో మధ్య ఉన్నత భూములు ఏవి?<br>3. మధ్య ఉన్నత భూములలో ఉత్తరం వైపుగా ప్రవహించే నదులను గుర్తించండి. దక్కన్ పీఠభూమికి ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమరల సరిహద్దులు ఏవి? దక్కన్ పీఠభూమిలో వేసవి విడిది ప్రాంతం ఏది? అగ్నిపర్వత ప్రక్రియ వల్ల ఏర్పడిన నల్లరేగడి నేలల వలన ఉపయోగం ఏమిటి? | 1. భారతదేశ పటంలో ద్వీపకల్ప పీఠభూమి ప్రాంతంలోని, కనుమలు, కొండలను గుర్తించండి.<br>2. హిమాలయ ప్రాంత భౌగోళిక పరిస్థితులతో ద్వీపకల్ప పీఠభూమిని పోల్చండి.<br>3. భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు – దీనికి కారణాలు ఏమిటి? |
| 6. | 1. గుడ్ మార్నింగ్ పిల్లలు,<br>2. భారతదేశం-ద్వీపకల్ప పీఠభూమి<br>3. భారతదేశం-థార్ ఎడారి, తీర మైదానాలు. | ఆరావళి పర్వతాలు, వర్షచ్ఛాయ ప్రాంతం, థార్ ఎడారి, బోడి గుట్టలు, శుష్క వాతావరణం, లూని నది, అంతస్థలీయ ప్రవాహం, పడమటి తీర మైదానం, తూర్పు తీర మైదానం, కావేరి నది, మహానది, చిల్కా, కొల్లేరు, పులికాట్ | 1. వర్షచ్ఛాయ ప్రాంతం గురించి చెప్పండి.<br>2. థార్ ఎడారి ఎక్కడ ఉంది? శుష్క వాతావరణంలో వర్షపాతం ఎలా ఉంటుంది? అంతస్థలీయ ప్రవాహ నది ఏది?<br>3. పడమటి తీర మైదానాన్ని ఎన్ని భాగాలుగా విభజించ వచ్చు? అవి ఏవి? తూర్పు తీర మైదానాన్ని ఎన్ని భాగాలుగా విభజించ వచ్చు? అవి ఏవి? తూర్పు, పడమటి తీర మైదానాల గురించి తేడాలు తెలపండి. తూర్పు తీర మైదానంలో గల సరస్సులు ఏవి? | 1.థార్ ఎడారికి నీళ్ళు అందిస్తున్న కాలువ ఏది?<br>2.భారతదేశ భౌతిక పటంలో డెల్టా ప్రాంతాలను గుర్తించండి.<br>3. ద్వీపకల్ప తీర మైదానాలను, గంగా-సింధూ నది మైదానంతో పోల్చండి.<br>4.తూర్పు మైదాన ప్రాంతాలు, పడమటి మైదాన ్ర పాంతాల మధ్య పోలికలు, తేడాలు ఏమిటి? |
| 7. | 1. గుడ్ మార్నింగ్ పిల్లలు,<br>2.థార్ ఎడారి, తీర మైదానాలు.<br>3. దీవులు | అరేబియా సముద్రం, బంగాళాఖాతం, అండమాన్ నికొబార్ దీవులు, లక్షదీవులు, సునామి, కోరల్ | 1. దీవుల గురించి మాట్లాడండి.<br>2.ఇందిరా పాయింట్ ఎక్కడ ఉన్నది? పగడపు దీవులు దేనికి ప్రసిద్ది?<br>3. అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులు ఏవి? | 1.భారతదేశ పటంలో దీవులను గుర్తించండి.<br>2. ప్రవాళబిత్తికల నుండి ఏర్పడిన దీవులు ఏవి? |

7. ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు:



BOYA PAKEERAPPA, SA, SS, ANANTHAPUR DIST.,